క్లుప్తంగా

చింతగుట్టలో ఫీవర్ సర్వే

శంకరపట్నం: మండలంలోని చింతగుట్ట గ్రామంలో శుక్రవారం వైద్యసిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్నవారి ఇంటి పరిసరాలను వైద్యాధికారి శ్రావణ్ పరిశీలించారు. జ్వరంతో పీడితుల రక్తన మూనాలు సేకరించి పరీక్షలకు ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్‌స్కూల్ విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాలస్వచ్ఛ కార్యక్రమంలో నేత్ర వైద్యులు అక్షయ్, సరిత, జలందర్ పరీక్షలు చేసి సమస్యలున్న విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ జ్యోతి, ఉపాధ్యాయులు, ఏఎస్ఎం, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

రామన్నపల్లిలో వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధి రామన్నపల్లి గ్రామంలో డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 56 మందికి పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ఆరుగురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. అనంతరం డ్రై డే కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులు, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, ఏఎన్ఎంలు కవిత, రమా, ఆశాలు వనిత, గీత, మణెమ్మ, రమ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో పౌరసరఫరాల శాఖ మేనేజర్ రజనీకాంత్, తదితరులు

చొప్పదండి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బియ్యం నాణ్యతను పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ ఎం. రజనీకాంత్ తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వెంట మజారుద్దీన్, సాయికుమార్, హెచ్ఎంలు, తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన నాయకులతో వొడితెల ప్రణవ్

జమ్మికుంట: మండలంలోని గడ్రపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్మూరి రాజేశ్వర్‌రావు, గాదె వీరగోపాల్‌తో పాటు 25 మంది నాయకులు జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సమక్షంలో ఆయన నివాసంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సదానందం, మాదారపు లింగారావు, నాయకులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న రాంరెడ్డి

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగి రాంరెడ్డి పుస్తకాలు అందజేశారు. విద్యార్థులు ఇంటర్నల్ పరీక్షలు రాసేందుకు రూ.ఆరువేలు విలువ చేసే పుస్తకాలు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అందించారని హెచ్ఎం జీవన్‌రెడ్డి తెలిపారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి



గన్నేరువరంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రామానుజాచార్యులు



ఇల్లందకుంట: హాజరు పట్టికను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు, తదితరులు

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–3లో శుక్రవారం సభ నిర్వహించారు. పోషకాహారం ప్రాధాన్యతపై గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఆర్డీఓ పీడీ శ్రీధర్, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవలను పిల్లలు, గర్భిణులు, తల్లులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రామానుజాచార్యులు అన్నారు. గన్నేరువరం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, ఆరోగ్యం, రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు సరోజన, రేణుక, పుష్పలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు నిర్వహించారు. మండలంలోని మొలంగూర్, చింతగుట్ట గ్రామాల్లో చిన్నారులకు మండల ప్రత్యేక అధికారి నాగార్జున అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ సేవలు, రక్తహీనతపై వివరించారు. పోషకపదార్థాలు తీసుకోవాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, వైద్యాధికారి శ్రావణ్, సూపర్‌వైజర్లు కవిత, ప్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఇల్లందకుంట మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో పుల్లయ్యతో కలిసి సందర్శించారు. పిల్లలకు అందించే ఆహారం, హాజరుపట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే వ్యాధులు దూరం



నిల్వ నీటిని పారబోస్తున్న మున్సిపల్ సిబ్బంది

హుజూరాబాద్: పరిసరాల శుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని 21వ వార్డు కౌన్సిలర్ మంద ఉమాదేవి అన్నారు. శుక్రవారం వార్డులో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని, మురుగుకాలువల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రతిరోజూ ఇంటింటికీ వచ్చే పారిశుద్య కార్మికులకు అందజేయాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డా.జరీనా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, ఆశా వర్కర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడురోజులు నీటి సరఫరా బంద్

హుజూరాబాద్: పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద పైపులైన్ లేకేజీ మరమ్మతుల దృష్ట్యా సాయిబాబా టెంపుల్‌రోడ్డు, హనుమాన్ టెంపుల్ రోడ్, జమ్మికుంటరోడ్, ప్రతాపవాడ, పోచమ్మ వాడ, మారుతినగర్, సూపర్‌బజార్ రోడ్, భూసారపు వాడకు శనివారం నుంచి మూడు రోజుల పాటు నల్లా నీటి సరఫరా ఉండదని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శుక్రవారం తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు సహకరించాలని కోరారు.

గోపాల్‌రావుపేటలో డీపీవో విచారణ



విచారణకు హాజరైన అధికారులు, ప్రజలు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో హనుమాన్ ఆలయ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ శుక్రవారం గ్రామంలో పోలీసు పహారా మధ్య విచారణ జరిపారు. గ్రామంలో గ్రామ దేవతలు, హనుమాన్ ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి తనఇంటి ముందు హనుమాన్ ఆలయాల నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో గతంలో డీఎల్‌పీవో విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందించాడు. ఇటీవల ఆలయ నిర్మాణాలకు పూజలు చేశారు. సత్యప్రసన్నారెడ్డి అడ్డు చెప్పడంతో ఈ సారి డీపీవో రవీందర్ విచారణకు వచ్చారు. గ్రామంలో ఇరువర్గాలు విచారణ స్థలానికి చేరుకోవడంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చొప్పదండి సీఐ ప్రకాశ్ గౌడ్, ఎస్ఐలు అనూష, సురేందర్ సిబ్బందితో పహారా కాశారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. డీపీవోతో పాటు డీటీసీపీవో అంజయ్య, ఎంపీవో శ్రవణ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌లు విచారణలో పాల్గొన్నారు.

నియామకం



బండారి మల్లయ్య

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన బండారి మల్లయ్యను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్‌గౌడ్ శుక్రవారం మల్లయ్యకు నియామకపత్రం అందజేశారు. నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి మల్లయ్య ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. మల్లయ్య నియామకం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు



వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్‌బాబు, తదితరులు

హుజూరాబాద్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయవంతానికి పార్టీలకతీతంగా నాయకులు సహకరించాలని హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు అన్నారు. కేసీ క్యాంప్‌లోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఓటరు జాబితాను తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించడానికి బీఎల్‌వోలు, బీఎల్ఏలు కృషి చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు సహకరించాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి, అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేస్తామన్నారు. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరించి జనవరి 6న తుది ఓటరు జాబితాను వెలువడుతుందన్నారు. అదే విధంగా ఓటరుకార్డుపై ఉన్న పొరపాట్ల పరిష్కారానికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కనుకయ్య, ఆయా రాజకీయ పార్టీల నాయకులు బాబు, రాజు, కిషన్‌రెడ్డి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



లింగారెడ్డి



మల్లినాథశాస్త్రి

చిగురుమామిడి: పీఆర్‌టీయూటీఎస్ సర్వసభ్య సమావేశం శుక్రవారం చిగురుమామిడి మండలంలో నిర్వహించారు. అనంతరం చిగురుమామిడి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగారెడ్డి, జనరల్ సెక్రెటరీగా ఆర్.మల్లినాథశాస్త్రి, అసోసియేట్ అధ్యక్షుడిగా ఏ.విక్రమ్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సీహెచ్ పద్మ, సెక్రెటరీగా రామ్‌కుమార్, మహిళా సెక్రటరీగా జి.సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జైపాల్‌రెడ్డి, రాష్ట్రశాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ డి. బాల్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రఘుపతిరెడ్డి, జి.అరుణ, ప్రతాప్‌రెడ్డి, శంకర్, అనిల్ రాజేశ్వర్‌రెడ్డి, సంఘం బాధ్యులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులున్నారు.

ముందస్తు శ్రీకృష్ణాష్టమి



వేడుకల్లో చైర్మన్ నరేందర్‌రెడ్డి, చిన్నారులు

హుజూరాబాద్: పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు కృష్ణుడు, గోపిక వేషాధారణతో సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అలరించారు. శ్రీకృష్ణుడి దశావతారం ప్రదర్శన కన్నులకు కట్టినట్లు చూపించారు. భగవద్గీతా పఠనం, కోలాటం, ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, పండుగ విశిష్టతలు తెలియజేయాల్సిన అవసరం ఉందని, శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టత గూర్చి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి దేవాలయంలో 27న శ్రీకృష్ణ జన్మాష్టమి నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మురళీధరాచార్యులు తెలిపారు. గుట్టపై సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటుందని, భక్తులు హాజరు కావాలని కోరారు. భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు చేశామని చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి తెలిపారు.

అంతరిక్ష దినోత్సవం



గీసిన చిత్రాలు చూపిస్తున్న విద్యార్థులు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పసుపునూరి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. చంద్రుడిపై చంద్రయాన్–3 ల్యాండింగ్ విధానం వివరించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందినవారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీవాణి, అంజయ్య, సురేందర్, శారద, మల్లికార్జున్, ఉమాదేవి, రమేశ్ పాల్గొన్నారు.

‘బహిరంగ చర్చకు సిద్ధమా?’



మాట్లాడుతున్న రమణారెడ్డి, నాయకులు

తిమ్మాపూర్: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై చేసిన ఆరోపణలను నిరూపించేందుకు బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాలు విసిరారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శుక్రవారం మాట్లాడారు. ఎమ్మెల్యే కవ్వంపల్లిపై చేసిన ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగడం విడ్డూరంగా ఉందని, అందుకే మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు రసమయికి ఎన్నికల్లో బుద్ధి చెప్పారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించమని హెచ్చరించారు. పార్టీ మానకొండూర్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు, నాయకులు అనిల్‌కుమార్, అంజయ్య, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాము, కొండల్ రావు, ఆశిక్ పాషా, లక్ష్మారెడ్డి, రమేశ్, లక్ష్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, రవి, శ్రీనివాస్‌రెడ్డి, దేవయ్య, కిషన్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య సంకీర్తనలు



గాయకులను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామం శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం వావిలాల నాగరాణి బృందం ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తుల్ని అలరించాయి. శనివారం శ్రీనివాస కల్యాణం, హరికథ కాలక్షేపం ఉంటుందని నాగరాణి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ కవిత, ఆలయ అర్చకులు శేషం నరసింహచార్యులు, నవీన్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది శంకర్, రాజయ్య, అనిల్ కుమార్, నిఖిల్, రవీందర్, సత్యనారాయణ, సంపత్, భక్తులు తదితరులున్నారు.



సైదాపూర్: మండల కేంద్రంలోని జనావాసాల్లో గొర్రెల మంద పెట్టడం వల్ల వర్షాకాలంలో దోమలు వృద్ధిచెంది రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కొనసాగుతుంటే గ్రామంలో వీధులన్నీ మురికికూపాలుగా మారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధుల్లో పెరిగినగడ్డిని తొలగించి దోమలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలనా గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి,
బి.సారయ్య, జీపీ కార్యదర్శి, సైదాపూర్ 96769 90912

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781,8790144227, 9553955664

సంక్షిప్త వార్తలు

● **25న బీసీ న్యాయవాదుల సదస్సు**

హుజూరాబాద్: బీసీ హక్కుల సాధన కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బీసీ న్యాయవాదులు ముందుండాలని ఐఎల్‌పీఏ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. 25న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సుకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూరాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు.

● **పోలీసుల విధులు బాధ్యతాయుతమైనవి**

జమ్మికుంట: పోలీసుల విధులు బాధ్యతాయుతమైనవి అని జమ్మికుంట టౌన్ సీఐ వరంగంటి రవి అన్నారు.ఏఎస్ఐ లక్ష్మారెడ్డి పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు.

● **గ్రంథాలయానికి రూ.75 వేలు విరాళం**

గంగాధర: మండలంలోని గర్షకుర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం కోసం కేరళ గ్రామీణ బ్యాంకు జీఎం చిందం రమేశ్, కెనరా బ్యాంక్ సీఎస్ఆర్ యాక్టివిటీ ద్వారా శుక్రవారం రూ.75 వేల విరాళం అందజేశారు. రమేశ్ మాట్లాడుతూ... విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు.

● **ఒకరికి గాయాలు**

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెం గ్రామంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన చల్ల కనకయ్య(60) శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది.తీవ్రగాయాలైన కనకయ్యను కేశవపట్నం పెట్రోలింగ్ పోలీసులు 108లో ఆస్పత్రికి తరలించారు.

● **జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య**

హుజూరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులు సరిత, విజయరెడ్డిపై దాడి హేయమైనా చర్య అని హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ కన్వీనర్ ధర్మారెడ్డి, కో-కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వారి విధులకు ఆటంకం కల్గించిన వారిపట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

● **గార్లకుంట మత్తడికి బుంగ**

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గార్లకుంట మత్తడికి శుక్రవారం బుంగపడింది. సాగు,తాగునీటికి కరీంపేట గ్రామస్తులు, రైతులకు కుంటే ఆధారం. మత్తడికి బుంగ పడడంతో నీరంతా దిగువకు వెళ్తోంది. శిథిలావస్థకు చేరిన మత్తడికి మరమ్మతు చేయకపోవడంతో బుంగపడిందని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

● **రుణమాఫీపై ఆందోళన వద్దు**

చొప్పదండి: రైతులు రుణమాఫీపై ఆందోళన చెందొద్దని డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్‌తో కలిసి శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ రూ.లక్ష మాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు.

● **వాస్తు శాస్త్రంలో పీహెచ్‌డీ**

తిమ్మాపూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నోముల సుధీర్‌గౌడ్ వాస్తు శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు. రాజస్థాన్‌లోని శ్రీమహర్షి కళాశాలలో పీహెచ్‌డీ పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించాడు. సుధీర్‌గౌడ్‌ను మండల వాసులు అభినందిస్తున్నారు.

● **సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

సైదాపూర్: మండలంలోని ఘణపూర్, అమ్మనగుర్తి గ్రామాల్లో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. అమ్మనగుర్తిలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంకదాసరి మల్లయ్య, ఘణపూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భువనచంద్ర, బెల్లపు గణేశ్, తీగల శ్రీధర్ పంపిణీ చేశారు.

● **ఊటూర్‌లో పశువైద్య శిబిరం**

మానకొండూర్‌రూరల్: మండలంలోని ఊటూర్ గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వివిధ రకాల టీకాలు వేశారు. శిబిరంలో డాక్టర్ సుష్మిత, రఫీ, సంధ్య, కుమార్, అజయ్, పాలకేంద్రం ప్రెసిడెంట్లు రాజేశం, సతీశ్, రైతులు పాల్గొన్నారు.

● **మత్తుపదార్థాలు–అనర్థాలపై అవగాహన**

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మత్తుపదార్థాలు–అనర్థాలపై హుజూరాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితం విలువైనదని, చెడుఅలవాట్లకు గురికావొద్దన్నారు. శ్రద్ధగా చదువుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకంక్షించారు. మత్తుపదార్థాలకు బానిస కొవద్దని సూచించారు.

● **నేత్రదానంపై అవగాహన**

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మోత్కులగూడెం గ్రామానికి చెందిన తాటికంటి భూమయ్య ఇటీవల మృతిచెందగా ఆయన నేత్రాలు దానం చేశారు. సదాశయ ఫౌండేషన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో శుక్రవారం నేత్రదానంపై అవగాహన, సంస్మరణ సభ నిర్వహించారు. భూమయ్య తాటికంటి అశోక్, కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం అందజేసి, ధన్యవాదాలు తెలిపారు.

● **వాహనాల తనిఖీ**

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు శివారులో శుక్రవారం కేశవపట్నం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా వేశామని ఎస్సై రవి తెలిపారు.

● **పేకాటరాయుళ్ల అరెస్ట్**

జమ్మికుంట: మండలంలోని శంభునిపల్లి గ్రామంలో ఎనిమిది మంది పేకాటరాయుళ్లను పట్టుకొని వారి నుంచి రూ.16,310 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శుక్రవారం రాత్రి తెలిపారు.

● **మద్యం పట్టివేత**

జమ్మికుంట:మండలంలోని కోరపల్లి గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన రూ.13,410 మద్యాన్ని సీజ్ చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి శుక్రవారం రాత్రి తెలిపారు. మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

● **కష్టాల్లో ఆదుకుంటా**

హుజూరాబాద్‌రూరల్: కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటానని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. సింగాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

● **ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన**

వీణవంక: విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జగదీశ్ అన్నారు. ఘన్ముకలలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆర్థిక అక్షరాస్యతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

● **రైతు రాజు కావడం ఇష్టంలేదు**

ఇల్లందకుంట: రైతు రాజు కావడం బీఆర్ఎస్ నాయకులకు ఇష్టంలేదని కాంగ్రెస్ నాయకుడు గడ్డి శ్రీనివాస్ అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేయకుండా రైతులకు మొండిచేయి చూపిందన్నారు.

● **పుస్తెమెట్టెలు అందజేత**

మానకొండూర్‌రూరల్: మండలంలోని కొండపలకల గ్రామంలో పాడి రైతు మాడ లక్ష్మితిరుపతిరెడ్డి కూతురు శ్రీవిద్య వివాహం శుక్రవారం జరిగింది. ఎస్ఆర్‌కే డైయిరీ ఆధ్వర్యంలో చైర్మన్ బండారి మారుతి పుస్తెమెట్టెలు అందజేశారు.